నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1 గురువారం 23 మార్చి 2023



నియోజకవర్గ ప్రజలకు అండగా ఉంటాం: ఎమ్మెల్యే

నవతెలంగాణ -మహమ్మదాబాద్

మండల పరిధిలోని దేశయిపల్లి గ్రామానికి చెందిన బీజం నారాయణరెడ్డి అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి తను అందుబాటులో లేకపోవడంతో స్థానిక జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి ద్వారా మృతుడి కుటుంబానికి రూ. 5వేలు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బిక్షపతి, సర్పంచ్ రఘుయాదవ్, గోపాల్‌రెడ్డి, బాలరాజ్, జంగాల వెంకటయ్య, రామ్ రెడ్డి, అంజిలయ్య తదితరులు పాల్గొన్నారు.

అరుణ్‌కు విశిష్ట సేవా పురస్కారం

నవతెలంగాణ- కందనూలు

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రానికి చెందిన ఫిజిక్స్ లెక్చరర్, సామాజిక సేవకులు, కవి ఫిజిక్స్ అరుణ్‌కుమార్‌కు తెలంగాణ సామాజిక రచయితల సంఘం జోర్దార్ తెలుగు దినపత్రిక ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆన్ లైన్ ద్వారా విశిష్ట సేవా పురస్కారాన్ని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావుల రాజేశం అందజేశారు. ఈ సందర్భంగా ఫిజిక్స్ అరుణ్‌కుమార్ మాట్లాడుతూ.. శాస్త్రీయ వైఖరితో, సామాజిక బాధ్యతతో తనవంతు పాత్ర ఉపాధ్యాయుడిగా, కవిగా, సేవకుడిగా కొన్ని సంవత్సరాలుగా పోషిస్తున్నానని, గాంధీజీ, ఠాగూర్, వివేకానంద, కలాం వంటి మహానుభావుల స్ఫూర్తితో ముందుకు వెళ్తున్నానని, అవార్డు కార్యక్రమం నిర్వాహకులకు ధన్యవాదాలు తెలిపారు.

రైతు ఘోస

- చివరి అయకట్టుకు అందని సాగునీరు
- భూ నిర్వాసితులకు నష్టపరిహారం ఏది?
- పీఎం ప్రణమ్ పేరుతో రైతులకు కష్టాలు



రైతు సమస్యలే ప్రధాన ఎజెండా

జిల్లాలో రైతులు వివిధ సమస్యలు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ధరణితో తీవ్ర ఇబ్బందులు ఉన్నాయి. పట్టాలు మార్పిడి చేయాలన్నా... పేరు మార్చాలన్నా.. విరాసత్ చేసుకోవాలన్నా.. ఇబ్బందులు ఉన్నాయి. మి స్సింగ్, ప్రభుత్వ భూముల ఆప్షన్ రాలేదు. దీంతో వేలాది ఎకరాలు పట్టాలకు నోచుకోవడం లేదు. పట్టా కాకపోవడంతో బీమా, రైతుబంధు వంటి పథకాలు అమలు కావడం లేదు. ఇటువంటి సమస్యల పరిష్కారం కోసం రేపటి నుంచి జరిగే రైతు మహాసభల్లో ఒక కార్యాచరణ రూపొందిస్తాం.

-రైతు సంఘం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, నాగర్‌కర్నూల్

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

నూటికి 80శాతం మంది ఆధారపడి జీవిస్తున్నా వ్యవసాయంపై పాలకులు వివక్ష చూపుతున్నారు. సాగునీరు అందిస్తున్నామని చెబుతన్నా... చివరి ఆయకట్టు నీరు లేక బీళ్లుగా మారుతోంది. ఏళ్ల తరబడి సాగు చేసిన అటవీ, పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని ఆందోళనలు చేసినా పాలక వర్గాలు పట్టించుకోవడం లేదు. జీఎస్టీ రైతుల పాలిట గుదిబండగా మారింది. రుణమాఫీ చేయకపోవడంతో కొత్త రుణాలు ఇవ్వడం లేదు. కల్వకుర్తి, పాలమూరు, రంగారెడ్డి లిఫ్టుల పరిధిలో నూతనంగా రిజర్వాయర్లు నిర్మించి ఆయకట్టుకునీరు ఇవ్వాలని పలు పార్టీలు, రైతు సంఘం నాయకులు కోరుతున్నారు. ఉమ్మడి జిల్లాలో సాగుమీద ఆధార పడిజీవించే వారు నూటికి 80శాతం ఉన్నారు. పాలకులు ఎవరూ మాట్లాడినా... రైతుల సమస్యల గురించే మాట్లాడు తారు. అయితే వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమవుతున్నారు. వన పర్తి, నాగర్‌కర్నూల్, జిల్లాలకు తాగు, సాగునీరు అందించే కల్వకుర్తి లిఫ్టు నేటికి లక్ష్యం నెరవేరడం లేదు. కల్వకుర్తి, అచ్చంపేటతోపాటు తలకొండపల్లి మండలాల చివరి ఆయకట్టుకు సాగునీరు అందడం లేదు. ఉపకాల్వలు, స్ట్రక్చర్ నిర్మాణాలు పూర్తి కాలేదు. ముఖ్యంగా వట్టెం, నార్లాపూర్, ఉదండాపూర్ రిజర్వాయర్ల పరిధిలో మునిగిన భూ నిర్వాసితులకు నేటికి పరిహారం అందలేదు. ఇక పాలమూరు రంగారెడ్డి పనులు జరుగుతున్నా... భూ నిర్వాసితులకు పరిహారం అందలేదు. ఏదుల రిజర్వాయరు పనులు పూర్తయినా... బాధితులకు ఇంటి నిర్మాణం భూమికి పరిహారం అందలేదు. ఇప్పటికీ అందోళనలు ఆగడం లేదు.

అటవీ భూములను నమ్ముకొని ఏళ్లతరబడి భూములను సాగు చేసుకుంటున్నారు. అచ్చంపేట అటవీ ప్రాంతంలో పోడుభూములు సాగుచేసుకుంటున్న వారు వేలల్లో ఉన్నారు. వీరికి పట్టాలు ఇస్తామని తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. అటవీ, పోడు భూములను సాగు చేసుకుంటున్న 150మందికి పట్టాలు తయారు చేశారు. అయినా.. ఇప్పటి వరకు పట్టాలు అందజేయలేదు. 2006 వరకు సాగులో ఉన్నవారికి గాకుండా 2014 జూన్ 2వరకు సాగులో ఉన్న అందరికీ పట్టాలు ఇవ్వాలని రైతులు కోరుతున్నారు. ముఖ్యంగా పీఎం ప్రణమ్ పేరుతో కేంద్రం ప్రభుత్వం రసాయానాలతో గాకుండా కేవలం సేంద్రీయ సేద్యం చేయాలని సూచిస్తోంది. ఈ విధానం అయితే దిగుబడి తగ్గి ఆహార కొరత ఏర్పడే అవకాశాలు ఉన్నాయని రైతు సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ముఖ్యం గా పాడి ఉత్పత్తుల మీద జీఎస్టీని విధిస్తున్నారు. ఈ విధానం వల్ల వినియోగ దారుల మీద తీరని భారం పడుతోందని ప్రజలు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. రైతులు, అనుబంధంగా పనిచేస్తున్న వారి సమస్యలు పరిష్కారం చేయాలని రుణమాఫీతోపాటు గిట్టుబాటు ధర కల్పించాలని రైతు సంఘం నాయకులు కోరుతున్నారు.

రేపటి నుంచి రైతు సంఘం జిల్లా మహాసభలు

జిల్లాలో రైతాంగం వివిధ సమస్యలు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా రుణ మాఫీ చేస్తామని ఇప్పటికీ ఆ ఊసే లేదు. చివరి ఆయకట్టుకు సాగునీరు ఇవ్వడం లేదు. ఇటువంటి సమస్యల పరిష్కారంకోసం రేపటి నుంచి నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో రైతు రెండో మహాసభలు జరుగుతున్నాయి. ఈ సభలకు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నంద్యాల నర్సింహారెడ్డి, పెసర కాయల జంగారెడ్డి వస్తున్నారు. ముఖ్యంగా ధరణి సమస్యల పరిష్కారం కోసం మహసభల సందర్భంగా ఒక కార్యాచరణ చేపడతామని చెబుతున్నారు.



25న మహిళా దినోత్సవ వేడుకలు..

- జిల్లా అధ్యక్షుడు సనాతన బాలస్వామి



నవ తెలంగాణ -మహబూబ్ నగర్

మహిళా దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఈ నెల 25న జిల్లా కేంద్రంలోని రోడ్ల భవనాల అతిథి గృహంలో నిర్వహిస్తున్నట్లు సీపీఎస్ జిల్లా అధ్యక్షుడు సనాతన బాలస్వామి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బీ గెస్ట్‌హౌస్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, రాష్ట్ర అధ్యక్షులు రంగాపురం స్థితప్రజ్ఞ హాజరు కానున్నారని తెలిపారు. ఈ సమావేశంలో పాత పింఛన్ అమలుకోసం పలు విషయాలను చర్చించినట్లు తెలిపారు. మహిళా ఉద్యోగులకు సన్మాన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ వేడుకలకు మహిళా ఉద్యోగులు అధిక సంఖ్యలో హాజరు కావాలని పేర్కొన్నారు. సంఘం ప్రధాన కార్యదర్శి చంద్రకాంత్, కార్యదర్శి రాఘవేందర్ రెడ్డి, కొండలరావు, పాండు, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఉచితంగా మినుములు పంపిణీ



నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

మండలం పరిధిలోని వెన్నచర్ల గ్రామంలోని రైతు వేదికలో ఎంపీపీ సూర్య ప్రతాప్‌గౌడ్ రైతులకు ప్రభుత్వ ఉచిత మినుముల ప్యాకెట్లను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రైతులు సేంద్రీయ వ్యవసాయం చేసేందుకు మొగ్గు చూపాలని, తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు వస్తాయని అందుకోసం మినుములు పెసర్లు, రాగులు, పచ్చజొన్న, పత్తి, మిర్చి, ఆయిల్ ఫామ్ వంటి మరియు ఆకుకూరలు, కూరగాయలు పంటను పండించాలని ఆయన రైతులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అందించే ఉచిత పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రైతుబంధుసమితి అధ్యక్షుడు వంగూరి రాంప్రసాద్, ఏతూఒ రవీందర్, ఎంపీటీసీ రవికుమార్, ఉపసర్పంచ్ భాస్కర్ రెడ్డి, రైతులు ఎల్లయ్య అవుట కురుమయ్య, కోళ్ల మషన్న, డి బాలస్వామి, కూర రవికుమార్, వి రామకృష్ణ , కోల్లే మాధవయ్య, సుల్తాన్, బాబు తదితరులు పాల్గొన్నారు.

కవిసమ్మేళనంలో పాల్గొన్న జిల్లా కవులు



నవ తెలంగాణ -మహబూబ్ నగర్

తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో శ్రీ శోభకృత్ నామ ఉగాది పండుగను పురస్కరించుకుని బుధవారం రాత్రి జరిగిన శ్రీ శోభకృత్ నామ ఉగాది కవిసమ్మేళనంలో జిల్లాకు చెందిన కవులు కే. లక్ష్మణ్ గౌడ్, డాక్టర్ భీంపల్లి శ్రీకాంత్‌లు పాల్గొన్నారు. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో జరిగిన కవిసమ్మేళన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి డాక్టర్ వీ. శ్రీనివాస్‌గౌడ్ విచ్చేశారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు గోరటి వెంకన్న, తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరి గౌరీశంకర్‌లు పాల్గొన్నారు. సభకు ప్రముఖ కవి డాక్టర్ అమ్మంగి వేణుగోపాల్ అధ్యక్షత వహించారు. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ, కోట్ల వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం కె. లక్ష్మణ్ గౌడ్, భీంపల్లి శ్రీకాంత్‌లను శాలువా, నగదుతో సన్మానించారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ -నారాయణపేట టౌన్

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న బీజేపీ మతోన్మద ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్య వంతం చేసే కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలో జరుగుతున్న సీపీఎం జనచైతన్య బస్సుయాత్రను జయప్రదం చేయాలని మండల సీపీఎం కార్యదర్శి గోపాల్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఉడుమలగిద్దలో వాల్‌పోస్టర్‌ను బుధవారం విడుదల చేశారు. దేశంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వరంగ సంస్థలను అమ్మేస్తూ ప్రజల మధ్య విభేదాలు మతఘర్షణలు సృష్టిస్తున్నారని అన్నారు. దేశ ప్రగతిని అదో పాతాళానికి పడవేశారని తెలిపారు. మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క ప్రభుత్వ సంస్థలు నెలకల్పకుండా ఉన్న సంస్థలను కారుచౌకగా ప్రైవేట్ వాళ్లకు అమ్మడం సిగ్గుచేటు అని అన్నారు. బీజేపీ విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా సీపీఎం పార్టీ జన చైతన్య బస్సుయాత్ర ప్రారంభించిందని అన్నారు. మార్చి 27న జిల్లా కేంద్రంలో జరిగే భారీ బహిరంగ సభలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం గ్రామ కార్యదర్శి ప్రకాష్, దొబ్బలి మల్లేష్, భీమప్ప, అశోక్, మేస్త్రి నరసింహ, ఆటో నరసింహ, వెంకటప్ప, కాశప్ప, కృష్ణ, మల్కప్ప, వార్డ్ మెంబర్లు బాలచందర్ పాల్గొన్నారు.

పీహెచ్‌సీ పరిశీలన

నవతెలంగాణ -తాడూర్

నేషనల్ క్వాలిటీ ఇన్సూరెన్స్ స్టాండర్డ్స్ బృందం బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డాక్టర్లే అబ్బీలే గోరె డాక్టర్ సౌమ్య మహంతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. పీహెచ్‌సీలో అందుతున్న సేవలు మౌళిక సదుపాయాలు, క్షేత్రస్థాయిలో రోగులకు సేవలు 6 డిపార్ట్ మెంటులకూ సంబంధించిన రికార్డ్స్‌ను పరిశీలించారు. అనంతరం మెడికల్ సిబ్బందిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీఎం అండ్‌హెచ్‌వో డాక్టర్ సుధాకర్‌లాల్, డాక్టర్ రవినాయక్, డాక్టర్ కృషమోహన్, డాక్టర్ ప్రదీప్‌కుమార్, డాక్టర్ సంతోష్, అభిరామ్, డాక్టర్ సంతోష్, డిపోడాక్టర్ రేణయ్య, సందీప్, నిరంజన్ విద్యాసాగర్, పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.



స్వతంత్రులవైపు ప్రజల చూపు

- నాయకుల కంటే స్వచ్ఛంద సంస్థలదే పారదర్శకత
- రాజకీయ నాయకులే కాదు..

ఎన్ఆర్‌ఐలు పొందర్లు ప్రజాసేవలో ..

- సేవల ద్వారా పట్టుసాధిస్తున్న యువకులు

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ఉమ్మడి జిల్లాలో రాజకీయాలు ట్రస్ట్ వట్టిపోయాయి. రెండుమూడు సార్లు ఎన్నికల్లో గెలిచి సంపాదన తప్ప వేరే ద్యాసలేదు. అందుకే వచ్చే ఎన్నికల్లో స్వతంత్రుల వైపు కొత్తగా రాజకీయాలకు వచ్చిన వారివైపు దృష్టి సారించారు. వీరు రాజకీయ నాయకులు కాదు. స్వతహాగా వారికి వందలఎకరాల భూమిలేదు. కార్పొరేట్ శక్తుల మాదిరిగా లాభదాయక సంస్థలు వీరికేమి లేవు. ఉన్నత చదువులు చదివి అమెరికా వంటి దేశాలకు వెళ్లి కష్టపడి డబ్బులు సంపాధించారు. ఈ డబ్బులతో తమ కుటుంబాలకే గాక సమాజ సేవకు కొంత ఖర్చు చేస్తున్నారు. పాలక వర్గాలకు దీటుగా సమాజసేవ చేస్తూ.. శబాష్ అనిపించుకుం టున్నారు. పిల్లల చదువులు, వైద్యం ఉపాధి కల్పిస్తే... ఇంకే ఉచితాలు అవసరం లేదంటున్నారు ఎన్ఆర్‌ఐలు. అందుకే ముందుగా సంపాదనలో సగానికిపైగా సమాజం కోసం ఖర్చు చేస్తూ.. సమాజంలో ప్రజలను కంటికి రెప్పలా చూసుకుంటున్నారు. ముఖ్యంగా కల్వకుర్తి మండలం సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి చేస్తున్న పనులు ప్రభుత్వ అభివృద్ధి పనులకు దీటుగా ఉన్నాయి. ఎన్ఆర్‌ఐలతోపాటు స్వచ్ఛంద సేవా సంస్థలపై నవతెలంగాణ ప్రత్యేక కథనం.

ఉమ్మడి జిల్లాలో ఫౌండేషన్‌ను ఏర్పాటుచేసి సామాజిక సేవ కార్యక్రమాలు చేస్తున్నారు. ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయం అందనివారు, పేదలు, ఉపాధికోసం ఎదురు చూస్తున్న వారికి ఆర్థికంగా సామజికంగా సహా యం చేస్తున్నారు. ముఖ్యంగా ప్రముఖ ఎన్ఆర్ఐ వెల్దండ మండలం చౌదరిపల్లి గ్రామానికి చెందిన సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ప్రభుత్వానికి సమాంతర సేవలు చేస్తున్నారు. తన సొంత ఊరికి నియోజకవర్గానికి సేవలు చేయాలన్న తలంపుతో ఆయన అమెరికాలో సొంత వ్యాపారాలను వదులుకొని ఈ ప్రాంతానకి వచ్చారు. ప్రధానంగా సొంతగ్రామం వెల్దండ మండలం చౌదరిపల్లిలో సీసీరోడ్లు, భూగర్భజలాలు ఏర్పాటు చేశారు. ఆమనగల్, మాడ్గుల, తలకొండపల్లి తదితర మండలాలలో వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఇక్కడ శుద్దజలాల సరఫరా, విద్య, వైద్యం, పాఠశాలల్లో బెంచీలతోపాటు మౌళిక వసతులు, వికలాంగులకు మూడు చక్రాల సైకిళ్లు,ఆస్పత్రిలోమౌళిక వసతులు ఏర్పాటుకోసం దృష్టి పెట్టారు. ఇప్పటివరకు రెండు కోట్లకు పైగానే ఖర్చు చేశారు. పూర్వ సొంతూరు అయిన గండీడ్ మండలం చౌదరిపల్లిలో ఐదు కోట్లు పెట్టి హనమాన్ దేవాలయాన్ని నిర్మిస్తున్నారు. ముఖ్యంగా విద్య, వైద్యంకోసం లక్షలు ఖర్చు చేస్తున్నారు. వచ్చే శాసన సభ ఎన్నికల్లో అధిష్టానం ఆదేశిస్తే.. పోటీలో ఉంటానని అంటున్నారు. విస్తృత ప్రజాసేవ చేయడానికి శాసన సభ ద్వారానే సాధ్యమని ఆయన నమ్ముతున్నారు. తలకొండపల్లి మండల జెడ్పీటీసీ ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మెన్ ఉప్పల వెంకటేష్‌సైతం తన ట్రస్టు ద్వారా వివిధ సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. ఇప్పటికే కల్వకుర్తి నియోజకవర్గంలో 11వందల ఇండ్లను నిర్మించి ఇచ్చారు. ఇంకా విద్య, వైద్యంతోపాటు వివిధ సంక్షేమపథకాలను సొంత డబ్బులతో అమలు చేస్తూ... చేయూత ఇస్తున్నారు. ఇప్పటికే ఆర్డీటీ ద్వారా స్వచ్ఛంద కార్యక్రమాలు చేస్తున్నారు. అచ్చంపేట నియోజకవర్గంలోని చెంచులకు వీరు పక్కా ఇళ్ల నిర్మాణంచేసి ఇచ్చారు. అమ్రబాద్, మున్ననూర్ తదితర పాంతాలలో ఇళ్లతోపాటు వివిధ ఉపాధి అవకాశాలు కల్పించారు. ఎమ్మెల్యేలు సైతం ట్రస్ట్ ద్వారా సహాయ సహకారాలు అందిస్తున్నారు. నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి ఎంజేఆర్‌ట్రస్టు, జడ్చర్ల ఎమ్మెల్యే సీఎల్ఆర్ ట్రస్టు, అచ్చంపేట ఎమ్మెల్యే జీబీఆర్ ట్రస్టు, మంత్రులు శ్రీనివాస్‌గౌడ్ నారాయణ చారిటబుల్‌ట్రస్టు, నీరంజన్‌రెడ్డి సింగిరెడ్డి చారిటబుల్ ట్రస్టు ఏర్పాటు చేసుకొని సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. పూర్తిస్థాయిలో సహకారం ఇవ్వకపోయినా ఆపద సమయంలో వీరు చేసే సేవలు ప్రజలకు బాగా ఉపయోగపడుతున్నాయి.

విస్తృతంగా ప్రజా సేవ చేయడమే లక్ష్యం

నేను ఇప్పటి వరకు అమెరికాలో ఉన్నా... ఉపాధి కోసం హైదరాబాద్ పోయినా.. తన దృష్టి అంతా సొంత గడ్డపైనే ఉండేది. తనకు ప్రజాసేవ చేయడం అంటే చాలా ఇష్టం. అందుకే సొంత డబ్బులతో ఒక స్వచ్ఛంద సంస్థను పెట్టి ప్రజలకు విద్య వైద్యం, ఉపాధి వంటి అవకాశాలు కల్పిస్తున్నాం.





రోడ్డు ప్రమాదంలో ఇద్దరికీ గాయాలు



నవతెలంగాణ- మహమ్మదాబాద్

ఉగాది పండుగకు బంధువుల ఇంటికి వచ్చి ఇద్దరికీ తీవ్ర గాయాలైన సంఘటన మండల సమీపంలో రామాలయం దగ్గర చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే స్థానికులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. కోయిలకొండ మండలం, సూరారం గ్రామానికి చెందిన శ్రీనివాసులు, భానుప్రకాష్ తండ్రికొడుకులు ఇద్దరు ఉగాది పండుగకు మహమ్మదాబాద్‌లో బంధువుల ఇంటికి వచ్చి పూజలో పాల్గొని భోజనాలు ముగించుకొని తిరిగి సొంత గ్రామానికి వెళుతుండగా కోస్గివైపు నుంచి వనపర్తికి చెందిన కారు వేగంగా వచ్చి బైక్‌ని ఢీకొట్టడంతో కల్వర్టులో బైక్‌తోపాటు తండ్రి కొడుకులు ఇద్దరికీ కిందపడి కాళ్లు, చేతులు విరిగిపోవడంతో 108 అంబులెన్స్‌కు సమాచారం ఇవ్వడంతో కారు డ్రైవర్‌తోపాటు తండ్రి కొడుకుల ఇద్దరినీ మహబూబ్నగర్ జిల్లా ఆసుపత్రికి తరలించారు.



ఘనంగా ఉగాది వేడుకలు



నవతెలంగాణ- మహమదాబాద్

మండల పరిధిలోని జూలపల్లి, వెంకట్ రెడ్డిపల్లి, గాధిర్యాల్ గ్రామంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ వీరాంజనేయ స్వామికి భక్తులు ఉదయం నుంచి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారికి అభిషేకం, మంగళహారతి, అనంతరం ఆంజనేయ చారిచే పంచాంగం ప్రసంగం, సాయంత్రం స్వామివారికివారికి పల్లకిసేవ, శకటోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెరికిటి వెంకట్రాంరెడ్డి, ఎంపీటీసీ కోట్ల రాముల మ్మ, డిప్యూటీ సర్పంచ్ రామకృష్ణ, సందొల్ల వెంకటయ్య, దేవనొల్ల చిన్న హనుమ య్య, మాచారం రాఘవేందర్ రెడ్డి, సందొల్ల చిన్న హనుమయ్య, లక్ష్మీకాంత్ రెడ్డి, హనుమంత్ గౌడ్, ముచ్చర్ల సురేశ్, శీలం హనుమయ్య చౌదరి నారాయణ, పుట్టి శంకరయ్య, కోట్ల రాములు, సాకలి వెంకటయ్య, ఈడికి అంజిలయ్య, గండిటి చంద్రయ్య, గుండాల కృష్ణయ్య, శ్రీనివాసులు, గాజుల శ్రీనివాసులు, బాలయ్య పాల్గొన్నారు.

బాలానగర్: మండల కేంద్రంలో పరిసర గ్రామాల్లో బుధవారం తెలుగు సంవత్సరాది శోభకృత్ నామ సంవత్సర ఉగాది పర్వదిన వేడుకలు ప్రజలు ఘనం గా జరుపు కున్నారు. ఉదయం నుంచే మామిడి తోరణాలతో గృహ అలంక రణ చేసినూ తన వస్త్రాలు ధరించి ఉగాది షడ్రుచుల పచ్చడి సేవించారు. ఉగాది ప్రత్యేకమైన భక్షా లు పిండి వంటలు చేసి బంధువులు కుటుంబ సభ్యు లు ఆనందోత్సవాలతో జరుపుకున్నారు. అనంతరం హను మాన్ దేవాల యాల ఆవరణలో వేద పండి తులు ఆయా గ్రామాల సర్పంచుల ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం చేసి ఈ సంవ త్సరం పంటలు, వర్షాలు ఆదాయ వివరాల ను రాశి ఫలాలు, రైతులకు ప్రజలకు వివరించారు. గ్రామ సర్పంచ్ బుచ్చిరెడ్డి, మాజీ ఎంపీపీ నరసింహులుతోపాటు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



రాబోయే రోజుల్లో బీఎస్పీదే రాజ్యాధికారం



- బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

నవతెలంగాణ - తిమ్మాజిపేట

రాబోయే ఎన్నికల్లో దొంగల పార్టీలకు మీ ఓటు వేయకుండా బహుజన సమాజ్ పార్టీకి ఓటు వేయాలని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. మండలంలో బుధవారం బహుజన రాజ్యాధికార యాత్రలో భాగంగా 23వరోజు బాజీపూర్, గొరిట, ఇప్పలపల్లి, మారేపల్లి తదితర గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో పార్టీ జెండాను ఆవిష్కరిం చారు. అనంతరం వారు మాట్లాడుతూ.. తెలంగాణలో సబండ ప్రజల బతుకులు మార్చడానికి బహుజన మహనీయుల ఆశయ సాధనకై పాదయాత్ర చేపట్టినట్లు తెలిపారు. బహుజన సమాజ్ పార్టీ అంటే ఒక పెద్ద కుటుంబం ఆ కు టుంబంలో మామూలు కార్యకర్తలకు ఇబ్బంది కలిగిన చీమ కుట్టిన, కార్యకర్త మీద దాడి జరిగినా రాష్ట్రం అంతా అగ్నిగుండమవుతది, తెలంగాణలో బహుజన సమా జ్ పార్టీ రాబోయే రోజుల్లో కేసీఆర్ గడీల పాలన కూల్చివే యబో తుందన్నారు. పేదల పాలనను కూలీల రైతు కూలీలు, కౌలురైతు కూలీలు దగా నిరుద్యోగ హమాలీల పాలలను పారిశుద్ధ కార్మికులు పాలనను తీసుకొచ్చే ఒకే ఒక్క పార్టీ బహుజన సమాజ్ పార్టీ అని అన్నారు. తన జీతం రెండు లక్షల 63 వేల వచ్చే జీతాన్ని వదిలేసి రాష్ట్రానికి నేనొక అడిషనల్ డీజీపీ రేపు డీజీపీ అయ్యే అవకాశం ఉన్న ఆరున్నర సంవత్సరాల సర్వీసు ఉండే అయినా బహుజన బిడ్డలకోసం వారి బాగుల కోసం వచ్చాను దగాపడ్డ తెలంగాణకోసం తన ఉద్యో గానికి రాజీనామా చేసి వచ్చానని అన్నారు. టీఆర్ఎస్ కాంగ్రెస్, బిజెపి పార్టీల నాయకులు ఓట్లప్పుడే వస్తారు ఓట్లు ఐపోంగనే బూట్లు చూపిస్తారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో దొంగల పార్టీలకు మీ ఓటు వేయకుండా బహుజన సమాజ్ పార్టీకి చేయాలన్నారు. ఉత్తరప్రదేశ్లో మాయావతి అధికారాల్లోకి వచ్చిన వెంబడే భూమిలేని పేదవారికి ఏడు లక్షల ఎకరాలు భూమి పంపిణీ చేశారని అన్నారు. మాయావతి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 14 లక్షల ఉద్యోగాలు పేదవారికి ఇచ్చారని అన్నారు. ఇప్పుడు వచ్చే ఎన్నికల్లో ఏనుగు గుర్తుకు ఓటు వేస్తే బహుజనుల బిడ్డల బతుకులు బాగుపడతాయన్నారు. ప్రతి పేదవాడికి ఎకరం భూమి కావాలంటే నెల నెల ఒకటో తారీకు జీతాలు రావాలంటే 10 లక్షల ఉద్యోగాలు రావాలంటే ప్రభుత్వ కాంట్రాక్టర్లు అన్ని కులాలు వారిగా పంచాలంటే మన బిడ్డలు గొప్పగా అంతర్జాతీయ ప్రమాణాలు ఉన్న పాఠశాలల్లో చదవాలంటే ఉచిత వైద్యం కావాలంటే రాబోయే ఎన్నికల్లో బీఎస్పీకి ఓటు వేసి గెలిపించాలన్నారు. ఆయనతోపాటు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి కుమార్, జిల్లా ఇన్‌చార్జి అంతటి నాగన్న, జిల్లా కార్యదర్శి బోనాసి రాంచందర్, అసెంబ్లీ అధ్యక్షుడు పృథ్వీరాజ్, మండల అధ్యక్షుడు సురేందర్, నాయకులు మహేష్‌యాదవ్, పరుశరామ్, బర్ల రాజ్, తదితరులు ఉన్నారు.



పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

బాలానగర్ : తెలుగు నూతన సంవత్సరం ఉగాది పండుగ పురస్కరించుకొని ఎమ్మెల్యే , మాజీ మంత్రివర్యులు డా.సీ.లక్ష్మారెడ్డి జడ్చర్ల నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం బాలనగర్ మండలంలోని నెరేళ్లపల్లి గ్రామంలో నూతన సీపీరోడ్ల నిర్మాణాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. అనంతరం ఆయనకు ప్రజలతో ఉండటమే పండగ అని అన్నారు. ప్రజలంతా ఈ సంవత్సరం సుఖ సంతోషాలతో ఉండాలని భగవంతుని కోరారు. ఆయన వెంట నెరేళ్లపల్లి సర్పంచ్ ఖలీల్.' చైర్మన్ వాళ్లే నాయక్. ఎంపీటీసీ లింగు నాయక్. టీఆర్ఎస్ మండల అధ్యక్షులు శ్రీనివాసరావు. ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి. కో ఆప్షన్ సభ్యులు జమీర్ భాష తో పాటు తదితరులు ఉన్నారు.

నీటి విడుదల



కొత్తకోట : కొత్తకోట, మదనాపురం మండలాల రైతాంగానికి సాగునీరందించే భీమా ఫేస్ 1,2 నుంచి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా జెడ్పీ వైస్ చైర్మన్ వామన్‌గౌడ్, సీడీసీ చైర్మన్ మాట్లాడుతూ తిరుమలాయపల్లి లిఫ్ట్ నుంచి దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు.. జెడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్ , సీడీసీ చైర్మన్ బీసం చెన్నకేశవరెడ్డి సంబంధిత అధికారులతో ఎమ్మెల్యేతో ఫోన్లో మాట్లాడించి కొత్తకోట మధునాపురం మండలాల రైతాంగానికి సాగునీరు విడుదల చేయించమని తెలిపారు. రైతులు చివరి పంటకు నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు.

క్రికెట్ టోర్నీ ప్రారంభం



నవతెలంగాణ- ధన్వాడ

తెలుగు సంవత్సరం ఉగాది పురస్కరించుకొని క్రికెట్ క్రీడాకారులకు ఉగాది పండుగ సందర్భంగా బుధవారం క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. విజేతలకు మొదటి బహుమతి కింద రూ.5000లు, రెండో బహుమతి రూ.2500లు నిర్ణయించారు. గ్రామస్తులు క్రీడాకారులకు ఉత్సాహం కల్పించి ఉగాది పండగ శుభాకాంక్షలు తెలిపారు. సర్పంచ్, వార్డ్ సభ్యులు క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. క్రికెటర్ ఆర్గనైజర్ గోవర్ధన్ పిటి తిరుమలేష్ వార్డు సభ్యులు వై నరసింహులు గ్రామ పెద్దలు ఈ టోర్నమెంట్ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు.

కారుగుర్తు ముగ్గును పరిశీలించిన ఎమ్మెల్యే



నవతెలంగణ - ధరూర్

31వ వార్డు కౌన్సిలర్ సతీమణి బీఆర్ఎస్ పార్టీ కారుగుర్తు ముగ్గు రూపంలో వేసింది. ఈ రంగుల ముగ్గును ఎమ్మెల్యే పరిశీలించారు. గద్వాల జిల్లా కేంద్రంలోని లింగం బాయ్ కాలనీలో 31 వ వార్డు కౌన్సిలర్ నరహరి శ్రీనివాసులు సతీమణి నరహరి సంగీత ఉగాది పండుగ సందర్భంగా ఉగాది పండుగ శుభాకాంక్షలు భారత రాష్ట్ర సమితి కి ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డికి , కారు గుర్తు రంగుల ముగ్గు రూపంలో చిత్రీకరించింది. దీనిని ఎమ్మెల్యే పరిశీలించి కౌన్సిలర్ సతీమణిని అభినందించారు. ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మురళి, గద్వాల టౌన్ పార్టీ అధ్యక్షుడు గోవిందు ఉపాధ్యక్షుడు ధర్మనాయుడు, బీఆర్ఎస్ నాయకులు భగీరథ, వంశీ , కురుమన్న, సీతారాములు , రాజు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం



నవతెలంగాణ - బాలానగర్

బాలానగర్ మండలంలోని తిరుమల గిరి గ్రామ పంచాయతీ పరిధిలోని బాల్యానాయక్ తండాకి చెందిన జర్పుల ధరమ్ సింగ్ (35) బుధవారం అనారోగ్యం తో మృతి చెందాడు. జర్పుల ధరమ్ సింగ్ మృతికి సంతాపం తెలిపిన బాలానగర్ టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నేనావత్ జగన్ నాయక్ అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం రూ. 5000/-ల ఆర్థిక సాయాన్ని అందజేశారు. తిరుమలగిరి ఉపసర్పంచ్ సింగపోగు శేఖర్, మాజీ సర్పంచ్ రాంజీ నాయక్, శివ, భాస్కర్, పాండు, సోమ్లా నాయక్, పార్టీ నాయకులు, గ్రామస్తులు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

రైతులను ఆదుకోవాలి



ఆత్మకూరు : మండలంలోని వివిధ గ్రామాలలో గత రెండ్రోజుల క్రితం అకాల వర్షం .. వీచిన ఈదురుగాలుల కారణంగా మామిడి తోట్లలో కాయలు రాలిపోయాయి. చెట్లు విరిగిపోవడం, వరిపైర్లు నేలమట్ట మయ్యాయి. దీంతో తీవ్ర పంట నష్టం వాటిల్లిందని బాధిత రైతులు పేర్కొంటున్నారు. ప్రభుత్వం పరిశీలించి తమను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. ఆత్మకూరు మండలంలోని కతేపల్లి గ్రామానికి చెందిన సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి, గ్రామ రైతులు కురువ మాసన్న కురువరాజు, కొండారెడ్డి ,గొల్ల కొండన్న , హరిజన్ ప్రవీణ్ తదితరులు మోట్లం పల్లిలో విష్ణువర్ధన్ రెడ్డికి సంబంధించిన మామిడి తోట , తిప్పుడంపల్లి గ్రామంలోని రైతులకు కూడా మామిడి పంట నష్టం జరిగినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ స్పందించి రైతులను ఆదుకోవాలని కోరారు.

హార్ట్ బీట్ లేని సమయంలో..

సీపీఆర్

- సీపీఆర్‌పై అవగాహన ఉండాలి
- పరికరాలు లేని సమయంలో సైతం సీపీఆర్ చేయ్యొచ్చు

నవతెలంగాణ - పెద్దమందడి

గుండెపోటు గురైన వ్యక్తి సీపీఆర్ విధానంతో బతికే అవకాశం ఉంది.

ఇటీవల చాలామందిలో గుండెపోటు సమస్యలు పెరిగిపోతున్నాయి. ఎంతో మంది సెలబ్రిటీలు గుండెపోటుతో మృతిచెందారు. ఆరోగ్యం విషయంలో ఎన్నో జాగ్రత్తలు తీసుకున్నా గుండె సమస్యలు తగ్గడం లేదు. గుండెపోటు వచ్చిన సందర్భాల్లో సీపీఆర్ చేస్తుంటారు. ఎలాంటి వారికి సీపీఆర్ చేస్తే పేషెంట్ బతికే అవకాశం ఉంటుంది..సీపీఆర్ ఎలా చేయాలనే అంశాలు ఈవిధంగా ఉన్నాయి.

కార్డియో పల్మనరీ రీససిటేషన్ (సీపీఆర్)

గుండె పనితీరు అకస్మాత్తుగా పడిపోయేటప్పుడు, ఆగిన వారికి వెంటనే పంప్‌చేసేందుకు ఉపయోగపడుతుంది. గుండెకు పంపింగ్ చేస్తూ, అదే సమయంలో ఊపిరితిత్తులు ఫ్రెష్ ఆక్సిజన్ తీసుకునేలా చేయాలి. ఇందుకోసం పేషంట్ నోట్లో నోరు పెట్టి ఊదుతూ గాలి అందించాల్సి ఉంటుంది. ఎలాంటి పరికరాలు లేకుండానే మన ఎదుట కుప్పకూలిన, ఆపస్మరక స్థితి ఉన్న గుండె ఆగిపోయిన లేదా సరైన పద్దతిలో గుండె కొట్టుకోకపోయినా ప్రాణాన్ని కాపాడుకునే అవకాశం ఉంటుంది.

ఎలాంటివారికి అవసరం..

కార్డియాక్ అరెస్ట్ అయిన వారందరికీ సీపీఆర్ తప్పకుండా అవసరమని గుండె వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. ఎలాంటి వారికి సీపీఆర్ అవసరమో తెలిసుండాలి. సాధారణంగా రెండు సందర్భాల్లో గుండె కొట్టుకోవడం ఆగిపోతుంది. ఒకటి గుండె కొట్టుకోవడం చాలా తగ్గిపోతుంది. హార్ట్ బీట్ ఉండదు. రక్తంసరఫరా ఆగిపోతుంది. ఇలాంటి వారికి ఈసీజీ స్ట్రెయిన్ లైన్ వ స్తుంది.ఇలాంటి వారికి సీపీఆర్ చేసి బతికించే అవ కాశాలు ఎక్కువగా ఉంటాయి. ఇక రెండోది.. గుండె వేగ ంగా కొట్టుకో వడం. సాధారణంగా గుండె నిమిషానికి 70 నుంచి 80 సార్లు కొట్టుకుంటుంది. ఈ సందర్భంలో గుండె పోటు వచ్చినప్పుడు ఎక్కువ సార్లు కొట్టుకోవడం జరుగుతుంది. ఆ తర్వాత గుండె అలసిపోయి ఒక్క సారిగా ఆగిపో తుంటుంది. ఆ సమయంలో మరణం తప్పదని వైద్యులు పేర్కొం టున్నారు. వారికి సీపీఆర్ చేస్తే ఎంతో మేలని వైద్యులు పేర్కొంటున్నారు.

సీపీఆర్ ఇలా చేయాలి..

గుండెపోటు లేదా కార్డియాక్ అరెస్టుకు గురైన వ్యక్తిని నేలపై వెల్లకిలా పడుకోబెట్టాలి. రెండు చేతులతో ఛాతీ మధ్యలో బలంగా ప్రెస్ చేస్తుండాలి. అలా 30 సార్లు వరుసగా చేయాలి. మధ్యలో నోటితో పేషెంట్ నోటిలోకి శ్వాసను ఇవ్వాలి. ఇలా ఆ వ్యక్తికి స్పృహ వచ్చేవరకు చేయాలి.పిల్లలకు మాత్రం ఛాతీ మధ్యలో ఒక చేతితోనే ప్రెస్ చేస్తూ ఉండాలి. ఇక శిశువుల విషయానికి కేవలం ఛాతీ మధ్యలో రెండు వేళ్లతో మాత్రమే మెల్లగా అదుముతూ ఉండాలి. సీపీఆర్ చేయ డంతో చాలామంది కోలుకున్నారు. సీపీఆర్ ఆగిపోయిన శరీర భా గాలకు తిరిగి రక్తం పంపిణీ అయ్యేలా చూస్తుంది. మెదడుకు రక్త సరఫరా జరిగేలా చేస్తుంది. ఈ లోపు ఆసుపత్రికి చేరుకుంటే ప్రాణాపాయం నుంచి గట్టెక్కవచ్చు.

శిక్షణ తీసుకున్న వారెవరైన చేయ్యొచ్చు..

సీపీఆర్ అనేది ఎవరికి చేయాలి.. వైద్యుడు గానీ, వైద్య సంబంధిత వ్యక్తిగానీ సీపీఆర్ చేయాలని లేదు. సీపీఆర్ గురించి శిక్షణ తీసుకున్న వారైనా చేయవచ్చు. సీపీఆర్‌ను ఒక పద్దతిలో చేయాలి. గుండె పై భాగంలో ఉండే స్టెర్నమ్ అనే ఎముక వద్ద ప్రెజర్ ఇచ్చి, హార్ట్‌ను స్టిమ్యులేట్ చేయాలి. ఎంత ప్రెజర్ ఇవ్వాలో అంతే ఇవ్వాలి. ఎక్కువ ప్రెజర్ ఇస్తే రిబ్స్ ప్రమాదం పొంచి ఉండే అవకాశం ఉంది. అలాగని నెమ్మదిగా చేస్తే ప్రెజర్ సరిపోదు. అందువల్ల ఒక మోతాదులో చేయాల్సి ఉంటుంది. అందుకే సీపీఆర్ శిక్షణ తీసుకున్నవారైతే మంచిది. వారు ఒక పద్దతిని అనుసరించి చేస్తారు. దీంతో గుండెపోటు వచ్చిన రోగి బతికే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఒకవేల అస్వస్థతకు గురైన పేషెంట్ ఉన్న ప్రదేశంలో బెడ్ లాంటిది లేకపోతే నేలమీద పడుకోబెట్టి చేయ వచ్చు. ఇద్దరు వ్యక్తులు కూడా సీపీఆర్ చేయవచ్చు. మరో వ్యక్తి నోటి ద్వారా శ్వాస అందించాలి. ఇలాంటి సమయంలో మంచి ఫలితాలు ఉంటాయని వైద్యులు చెబుతున్నారు.

సీపీఆర్ చేసే విషయంలో .. గుర్తించుకోవాల్సిన అంశాలు

శ్వాస ఆగిపోకుండా చూడాలి. హార్ట్ బీట్ రివకీర అయ్యేలా చేయాలి. రక్తం పంపింగ్‌ను పునరుద్దరించాలి. ??పేషెంట్ స్పందనను బట్టి ప్రతి ఐదు బీట్లకు ఒకసారి నోటి ద్వారా శ్వాసను అందించాలి. ఇవన్ని చేయాలని శిక్షణ పొందిన వారికే సాధ్యమవుతుందని వైద్య నిపుణులు చెబుతున్నారు.

పేషెంట్ కోలుకునే అవకాశాలున్నాయి..

సీపీఆర్ చేస్తే పేషెంట్ రెండు నిమిషాల్లోనే కోలుకునే అవకాశం ఉంది. కొందరికి ఎలక్ట్రిక్ షాక్ లాంటివి అవసరం ఉండవచ్చు. అలాంటి వారు కోలుకునేందుకు కనీసం అరగంటకుపైగా సమయం పట్టే అవకాశం ఉందంటున్నారు.

సరైన పద్దతిలో సీపీఆర్ చేస్తే మేలు..



సరైన పద్దతిలో సీపీఆర్ చేస్తే రోగి కోలుకునే అవకాశం ఉంటుంది. శిక్షణ తీసుకున్న వారైతే సీపీఆర్ సమర్థవంతగా చేయవచ్చు. తగిన జాగ్రత్తలు తీసుకుంటూ సీపీఆర్ చేయాలి.

– దాక్టర్ చైతన్యగౌడ్, ఆర్ఎంఓ, ప్రభుత్వ జనరల్ హాస్పిటల్, వనపర్తి.

108 ఉద్యోగులకు శిక్షణ ఇచ్చాం..



108 అంబులెన్స్‌లో పనిచేసే ప్రతి ఉద్యోగికి మొదటి రోజుల్లోనే నిపు ణుల చేత ప్రత్యేక సీపీఆర్ శిక్షణ ఇచ్చాం. ప్రస్తుతం సమాజంలో ప్రతి ఒక్కరూ సీపీఆర్ గురించి తెలుసుకొని ఉండాలి.

– బాలరాజు, 108 అంబులెన్సు, వనపర్తి జిల్లా కోర్డినేటర్.

సీపీఆర్‌తో చాలా కేసులను బతికించాం..



గుండెకు సంబంధించిన కేసులు తరచుగా వస్తుంటాయి. చాలా కేసులలో సీపీఆర్ చేయడం వలనే రోగిని ప్రాణాలతో హాస్పిటల్ తీసుకెళ్ల గలుగు తున్నాం. ప్రత్యేకమైన నిపుణులతో శిక్షణ తీసుకో వడం వల్ల ఇది సాధ్యమవుతుంది.

– బుద్వేష్, 108 ఏమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్

రోగిని బతికించవచ్చు..



అపస్మారక స్థితిలో, కార్డియాక్ అరెస్ట్ అయిన వారిని గుర్తించిన వెంటనే మన దగ్గర ఎలాంటి పరికరాలు లేకుండానే సీపీఆర్ సరైన పద్దతిలో చేసి రోగిని బతికిం చవచ్చు.

– జహంగీర్,108 పైలట్(డ్రైవర్), బిజినపల్లి.

గ్యాస్ సిలిండర్ ధరలు పైపైకీ..!

- క్రమంగా సిలిండర్‌పై సబ్సిడీ తగ్గింపు
- పట్టించుకోని ప్రజాప్రతినిధులు
- అయోమయంలో గ్యాస్ వినియోగదారులు



వనపర్తిరూరల్ : వంట గ్యాస్ ధర భారీగా పెంచడంతో సామాన్యులపై పెనుభారం పడుతోంది. పెట్రోల్, డీజిల్ ధరలు సైతం 2014తో పోల్చుకుంటే గణనీయంగా పెరిగిన విషయాన్ని పరిశీలిస్తే.. గత ప్రభుత్వాలకు ప్రస్తుత కేంద్రప్రభుత్వానికి మధ్య తారతమ్యాన్ని ఇట్టే అర్థం చేసుకోవచ్చు. ప్రతిపక్షాలు, ప్రజాసంఘాలు, సామాన్య ప్రజానీకం కేంద్రప్రభుత్వ ధరల పెరుగుదలపై అనేక సార్లు విమర్శలు గుప్పించినా, వ్యతిరేకతను ప్రదర్శించినా కేంద్రప్రభుత్వం అనుకూలంగా ఆలోచించకపోవడం సామాజిక బాధ్యతను విస్మరించడమేనని పలు వురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. 2024లో జరిగే సార్వత్రిక ఎన్నికల సందర్భంగా అఖిలపక్షాలు, ప్రజా సంఘాలతో పాటు సామాన్య ప్రజలు నిశితంగా పరిశీలించిన అంశాలను ధరల పెరుగుదలను ప్రశ్నించే అవకాశం ఉన్నప్పటికీ సమర్థించుకోవడానికే ప్రయత్నించడం కొసమెరుపు. ధరలను తగ్గించి ప్రజల పక్షపాతిగా మిగిలిపోవడానికి సాహసించడం లేదంటే తమ గోతిని తామే తవ్వుకోవడం వంటిదని నిపుణులు, విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు.

గత నాలుగేళ్లుగా పెరిగిన గ్యాస్ ధరలు..

2019 నుంచి 2023 మార్చ్ ఒకటి వరకు ఏడుసార్లు పెంచినట్లుగా గమనించవచ్చు. ప్రస్తుత ఎన్డీఏ ప్రభుత్వం 2014లో అధికారంలోకి వచ్చేనాటికి గ్యాస్ ధర రూ.410లు ఉంటే 2019లో రూ.701లు, 2020లో రూ.746లు ఉంటే 2021లో రెండు సార్లు పెరిగింది. ఆ తర్వాత 2021 ఫిబ్రవరిలో రూ.921లు ఉంటే అక్టోబర్లో రూ.952కు చేరింది. ఏప్రిల్ 2022న, రూ.1002 లు ఉండగా.. 2022 మే వరకు రూ.1055 , జూలై 2022 వరకు రూ. 1105కు ఎగబాకింది. 2023 మార్చ్ ఒకటవ తేదీన కేంద్రం పెంచిన తాజాగా గ్యాస్ సిలిండర్ ధర పెంపుతో ప్రస్తుతం రూ.1155లు, కొన్ని రాష్ట్రాలలో రూ.1180లకు విక్రయిస్తున్నట్లుగా తెలుస్తుంది. గత తొమ్మిది సంవత్సరాలలో బీజేపీ ప్రభుత్వం సిలిండర్ ధరపై రూ. 745లు అదనంగా పెంచింది . సామాన్య ప్రజల ఆదాయం అంతంత మాత్రమే.. కరోనాతో మరి ంత దుర్భర పరిస్థితుల్లోకి నెట్టబడిన విషయం తెలిసిందే. ఆ పరిస్థితులను ఏమీ పట్టించుకోకుండా కేంద్రం తన హయాంలో మూడు రెట్లు పెంచిందంటే సా మాన్య ప్రజల ఆదాయం, ఆర్థిక వ్యవస్థ సంక్షోభంలో పడింది. 2014లో గ్యాస్ సిలిండర్ ధర రూ.400లు ఉన్నప్పుడే బీజేపీ నాయకులు ఆందోళన వ్యక్తం చేయడమే కాకుండా స్మృతి ఇరానీ వంటి కొందరు గ్యాస్ సిలిండర్లతో రోడ్లపైకి వచ్చి ధర్నాలు చేసి తమ నిరసన వ్యక్తం చేసిన విషయాన్ని గమనిస్తే.. అదే బీజేపీ ప్రభుత్వ హయాంలో దాదాపు మూడు రెట్ల ధరలు పెంచిన సందర్భంలో ప్రజలు, ప్రజాస్వామిక వాదులు అఖిలపక్షాలు చేస్తున్న నిరసనలు, ఆందోళనలను కేంద్రం ఏ మాత్రం పట్టించుకోకపోవడం విశేషం. ప్రజా వ్యతిరేక విధానాలతో పరిపాలనను చట్టబద్ధం చేసుకోవాలనే ఆలోచన పెను ప్రమాదాలకు దారి తీసే అవకాశాలు లేకపోలేదు.

సబ్సిడీని తగ్గించి ..

సిలిండర్‌పై ఉన్న సబ్సిడీని ఎన్డీఏ ప్రభుత్వం క్రమంగా తగ్గిస్తూ ప్రస్తుతం నామాత్రంగా కొనసాగించడాన్ని గమనిస్తే.. ఒకవైపు ధరలు పెంచడం.. మరొకవైపు సబ్సిడీ రూపంలోనైనా కొంత ఆసరా అందుతుందంటే దాన్ని కూడా 0 చేసిన కారణంగా పేదల పైన పెను భారం పడింది. ఈ విషయాన్ని కేంద్రం ఎందుకు గమనించడం లేదో అర్థం కావడం లేదు . ప్రభుత్వ అంచనాల ప్రకారంగా గత ప్రభుత్వ హయాంలో ఏటా రూ.2,14,000 కోట్లు గ్యాస్‌కు సబ్సిడీ రూపంలో అందిస్తే .. తర్వాత అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం ఏటా రూ.37,2 00 కోట్లకు సబ్సిడీని తగ్గించినట్లుగా తెలుస్తుంది. ఈ సబ్సిడీని క్రమంగా తగ్గించిన ప్రభుత్వం 2023 నాటికి నామమాత్రం చేస్తూ.. రూ.180 కోట్లు మాత్రమే ఇస్తున్నదంటే రెండు ప్రభుత్వాల మధ్యన ఎంత తేడా ఉందో మనం గమనించవచ్చు . ఇక ఈ సబ్సిడీని సంవత్సరాల వారీగా పరిశీలిస్తే 2018 -19 సంవత్సరంలో 37,200 కోట్లు ఉంటే 2019 -20 సంవత్సరానికి 24,172 కోట్లకు తగ్గించడం జరిగింది . 1920- 2021 సంవత్సరానికి 1186 కోట్లకు తగ్గిస్తే 21 -22 సంవత్సరానికి 1811 కోట్లకు పడిపోయిన విషయాన్ని గమనించినప్పుడు కేంద్రం ఒకవైపు సిలిండర్ ధరను పెంచుతూ మరొకవైపు దానికి సమాంతరంగా సబ్సిడీని తగ్గిస్తూ ప్రజల పై ఆర్థిక భారాన్ని మోపడానికి కుట్రపూరితంగా వ్యవహరిస్తోందని చెప్పవచ్చు.ప్రస్తుతం రూ.180 కోట్లకు కేంద్రం ఇచ్చే సబ్సిడీ దిగజారింది అంటే సబ్సిడీ రూపంలో లబ్ధిదారుల ఖాతాలలో జమ అయ్యే డబ్బు ఒక రకంగా నిల్ అని చెప్పవచ్చు. చట్టసభలలో ప్రతిపక్షాలు ఇతరత్రా మేధావులు , వ్యాసకర్తలు, పత్రికలు సామాజిక మాధ్యమాలలో విస్తృతంగా ప్రచారం కావడంతో ప్రజా చైతన్యాన్ని ఎవరు ఆపలేరు. అరచేతిని అడ్డుపెట్టి సూర్యకాంతిని ఆపలేనట్లే అధికారాన్ని అడ్డుపెట్టుకొని ప్రజల అభిప్రాయాలను, భిన్నాభిప్రాయాలను, వ్యతిరేకతను,ప్రజా ఉద్యమాన్ని ,చైత న్యాన్ని ఎవరూ కూడా ఆపలేరని ప్రభుత్వాలు గుర్తిస్తే మంచిదని విద్యావంతుల అభిప్రాయం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధిక ధరలతో పాటు నిర్లక్ష్య, సాచివేత వైఖరిని అవలంబిస్తే రాబోయే ఎన్నికల్లో ప్రభుత్వానికి తగు రీతిలో గుణపాఠం చెప్పేందుకు ప్రజలు వెనుకాడరని నిపుణులు , మేధావులు పేర్కొంటున్నారు.

ఎస్సీ, ఎస్టీలకు వ్యాపార అవకాశాలపై .. నేడు సదస్సు

మహబూబ్ నగర్ : ఆహార తయారు పరిశ్రమల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం, డిక్కీ తెలంగాణ చాప్టర్ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఎస్సీ ఎస్టీ లకు వ్యాపార అవకాశాలపై గురువారం అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ జాతీయ అధ్యక్షులు నర్ర రవికుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని సుదర్శన్ కన్వెన్షన్ హాల్లో ఆహార తయారు, పరిశ్రమలు - ఎస్సీ - ఎస్టీ పథకాలు, నూతన వ్యాపార అవకాశాలు అంశంపై ఒకరోజు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ప్రస్తుతం ఆహార తయారీకి సంబంధించిన వ్యాపారం నిర్వహిస్తున్న వారు, నిర్వహించాలని ఆసక్తి ఉన్న వారు, ఇన్వెస్టర్స్, విద్యార్థులు, ప్రొఫెషనల్స్, ఎస్సీ, ఎస్టీలు మాత్రమే తమ పేర్లు ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకోవాలని తెలిపారు. ఆసక్తి గల వారందరూ ఉదయం 9:30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఓపికతో పాల్గొనేవారు మాత్రమే తమ పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. ఉదయం 9:30 గం:ల తరువాత వచ్చిన వారికి, హల్ లోనికి ప్రవేశం లేదన్నారు. ప్రతి ఒక్కరూ కూడా మంచి "డ్రెస్ కోడ్ తో సూటు, బూటు లేదా బ్లేజర్" తో హుందాగా పాల్గొనాలని కోరారు. వచ్చిన వారందరికీ రెండు పూటలా టి, స్నాక్స్ , మధ్యాహ్న భోజనం కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ అవగాహన సదస్సుకు ముఖ్య అతి థులుగా అరుణ దాసరి, రాష్ట్ర అధ్యక్షులు, తెలంగాణ చాప్టర, వనజాక్షి నర్రా, మెంటార్ ఉమెన్ వింగ్, తెలంగాణ, డాక్టర్ శ్రీనివాస్ గౌడ్ మంత్రి వర్యులు, నిరంజన్‌రెడ్డి మంత్రివర్యులు. పార్లమెంట్ సభ్యులు రాములు, మన్నె శ్రీని వాస్ రెడ్డి, స్వర్ణ సుధాకర్, చైర్పర్సన్ జిల్లా పరిషత్, గౌరవ శాసన సభ్యులు లక్ష్మారెడ్డి ఎమ్మెల్యే, ఆలవెంకటేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యే , రాజేందర్ రెడ్డి, ఎమ్మెల్యే, వీరితో పాటు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని కలెక్టర్లు పాల్గొంటారని తెలిపారు.

పట్టణంలో పంచాంగ శ్రవణం

ఆత్మకూర్ : ఆత్మకూరు పట్టణంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయం నందు ఉగాది పండుగ పురస్కరించుకొని బుధవారం సాయంత్రం పంచాంగ శ్రవణం పటించారు. ఇందులో భవిష్యత్ కాలం, వివిధ రాశుల బలాలు, లాభనష్టాలపై పండితులు వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రి రవికుమార్ యాదవ్, వేద పండితులు, కౌన్సిలర్లు రామకృష్ణ , మోసిన్, పట్టణపుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.



బీటీ రోడ్డు పనులు పూర్తి

- ఆనందంలో గ్రామస్తులు
- ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు

నవతెలంగాణ - ఊట్కూర్



ఎన్నో ఏళ్లుగా తమ గ్రామ బీటీ రోడ్డు గుంతల మయంగా మారి రాకపోకలకు అంతరయంగా ఏర్పడి అవ స్థలు ఎదుర్కొంటున్న పరిస్థితి. ఈ విషయాన్ని మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి గుర్తించి బీటీ రోడ్డు మంజూరు చేసి బీటీ రోడ్డు పనులు కూడా పూర్తి కావటంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని చిన్న పొర్ల గ్రామా రోడ్డు గేటు నుంచి గ్రామ వరకు మూడున్నర కిలోమీటర్లు ఉంది. ఈ రోడ్డు దాదాపు పది సంవత్సరాల నుంచి గుంతలమయంగా ఉండేది. దీంతో గ్రామానికి అత్యవసర సమయంలో అంబులెన్స్ రావాలన్న ఆలోచన చేసి వచ్చే సంఘటనలు లేకపోలేదు. పలు సమస్యలను గుర్తించిన మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి బీటీ రోడ్ నిర్మాణం కోసం రూ. కోటి 30 లక్షలు మంజూరు చేసి బీటీ రోడ్డు పనులను ప్రారంభించారు. స్వయంగా ఎమ్మెల్యే రోడ్డు పనులను పర్యవేక్షించి పనులు వేగవంతమై పూర్తి కావడంతో గ్రామస్తులు, వాహనదారులు ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపి హర్షం వ్యక్తం చేస్తున్నారు. బీటి రోడ్డు నిర్మాణం పనుల పూర్తికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామా రోడ్డు చూడముచ్చటగా మారడంతో గ్రామస్తులలో ఆనందం వెల్లివిరుస్తోంది.

ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు..



గతంలో రోడ్డు గుంతల మయంగా మారడంతో ఆటో వెళ్లడానికి కూడా ఇబ్బందికరంగా ఉండేది. ఆటో తరచూ రిపేరింగ్ కి వచ్చేది. డీజిల్ ఎక్కువ ఖర్చయ్యేది. ప్రస్తుతం ఎమ్మెల్యే స్పందించి తమ గ్రామ రోడ్డును బీటీ రోడ్డు పనులు పూర్తి చేయించటం పట్ల ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

– శేఖర్, ఆటో డ్రైవర్.

బీటీ రోడ్డు మంజూరుపై హర్షం..



స్థానిక ఎంపీటీసీ, గ్రామ, మండల బీఆర్ఎస్ నాయకులు ప్రజా ప్రతినిధులు అధికారులు ప్రజల సహకారంతో మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఆదేశం మేరకు మంజూరైన బీటీ రోడ్డు పనులు పూర్తయ్యాయి. హర్షవ్యక్తం చేశారు. ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

– ఎస్ ఎం షకీల్ , బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు

కల నెరవేరింది..



తమ గ్రామ రోడ్డు గుంతల మయంగా మారిన రోడ్డు బీటీ రోడ్డుగా మారాలని కన్న కల మక్తల్ ఎమ్మెల్యే చిట్టెంరామ్మోహన్ రెడ్డి సహకారంతో పూర్తయింది. మక్తల్ ఎమ్మెల్యే ,బీ ఆర్ఎస్ మండల నాయకులు, ప్రజాప్రతి నిధులు , స్థానిక ప్రజల సహకారంతో మరింత అభివృద్ధి పనులు చేయడానికి తన వంతు కృషి చేస్తా.

– రవి ప్రసాద్ రెడ్డి, ఎంపీటీసీ

నవతెలంగాణ
నాగర్‌కర్నూలు
3
గురువారం 23 మార్చి 2023

వైభవంగా ఉగాది వేడుకలు



నవతెలంగాణ -మక్తల్ :
మండలంలోని ఉగాది పండుగ సందర్భంగా నల్లజా నమ్మ మం దిరం వద్ద అన్న దానం కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమానికి దాత రాము అన్న ప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మధు సూదన్‌రెడ్డి, నరసింహారెడ్డి, జుట్ల శంకర్, నర్సింహారెడ్డి, వాకిటి శ్యాము, అంజి, పూజారి నాగేందర్, భక్తులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ కవర్లతో అనర్థాలు



నవతెలంగాణ - తిమ్మాజీపేట
ప్లాస్టిక్ కవర్లను వాడవద్దని వాటి నుంచి ఎన్నో అనర్థాలు పొంచి ఉంటాయని సామాజిక విజ్ఞాన కళాశాల విద్యార్థులు ప్రజలకు వివరించారు. మండలంలోని ఆవంచ గ్రామంలో బుధవారం జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల ఆవరణంలో ప్రత్యేక జాతీయ సేవా శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా రావేప్ విద్యార్థులు ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలని గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ప్రజల అవసరాల నిమిత్తం సంచులను వాడాలని ప్లాస్టిక్‌ను తప్పనిసరిగా నిషేధించాలని తెలిపారు. ప్లాస్టిక్ వాడడంతో భూమిలో కలిసిపోయి భూగర్భ జలాలు అడుగంటి పోతాయన్నారు. జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణంలో యువతకు పాతబట్ట చీరలతో డోర్ మాట్లు తయారు చేసుకునే విధానాన్ని నేర్పించారు. ఈ కార్యక్రమంలో రావేప్ విద్యార్థులు సౌజన్య, అనురాధ, పావని, నిహారిక, లావణ్య, రిజ్వానా, రమ్య, సాత్విక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహారెడ్డి, జాతీయ సేవా పథకం ఇన్చార్జి గాయత్రి, గ్రామస్తులు ఉన్నారు.

డాక్టర్ జీ జీవితం అందరికీ ఆదర్శనీయం



నవతెలంగాణ- మక్తల్
పట్టణంలోని సత్యసాయి మందిరంలో జరిగిన రాష్ట్రీయ స్వయంసేవక సంఘ ఆధ్వర్యంలో జరిగిన ఉగాది ఉత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మణికంఠగౌడ్, ముఖ్య వక్తగా క్షేత్ర ధర్మజాగరణ ప్రముఖ్ అమరలింగన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారతమాత, డాక్టర్జీ గురూజీ చిత్రపటాలకు పూల మాలలు వేసి పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా క్షేత్ర ధర్మ జాగరణ ప్రముఖ అమర లింగన్న మాట్లాడుతూ.. ప్రతి మనిషి తన జీవితంలో వచ్చే వివిధ సుఖ దుఃఖాలను సమానంగా స్వీకరించి జీవితాన్ని ఆనందంగా గడపడమే ఉగాది అని అన్నారు. ఉగాది రోజున జన్మించిన పరమ పూజనీయ డాక్టర్ జీ కారణజన్ముడని ఆయన జీవితం అందరికీ ఆదర్శనీయమని, ఆయన జీవిత విశేషాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పరివార్ సంస్థల ప్రతినిధులు లక్ష్మీ కాంత్‌రెడ్డి, కొండయ్య, గరిడి నింగిరెడ్డి, ఉండేకోడ్ రవికుమార్, కృష్ణారెడ్డి, కావలి వెంకటేష్, తిరుపతి, శ్రీనివాసులు, నవీన్, భీమ్‌రెడ్డి, రవీందర్, నాగార్జున్, బాబురావు, ప్రతాప్‌రెడ్డి, చందాపురం, చంద్రశేఖర్, కల్లూరి నాగప్ప, రాజశేఖర్, నరసింహారెడ్డి, బాల్‌రాజ్, వంశీ, వినయ్, మహదేవమ్మా, శశికళ, పార్వతి, రాధిక, లావణ్య రాధిక కార్యకర్తలు, మహిళలు విద్యార్థులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నెడనూరి దిలీపాచారి



నవతెలంగాణ-బిజినేపల్లి
క్రీడలతో మానసికోల్లాసం అని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నెడనూరి దిలీపాచారి అన్నారు. మండలంలోని ఖానాపూర్‌లో బుధవారం ఉగాది పర్వదినం పురస్కరించుకొని గ్రామ యువకులకు నిర్వహించిన కబడ్డీ, వాలీబాల్, క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించి ఆయన మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో పండుగల సందర్భంగా యువకులకు వివిధ క్రీడా పోటీలు నిర్వహించడంతో వారిలో సామాజిక స్పృహ అలవడుతుందన్నారు. గ్రామంలో ప్రతి పండుగకు యువతకు వివిధరకాల క్రీడా పోటీలతోపాటు పోటీ పరీక్షలకు అనుగుణంగా వివిధరకాల పరీక్షలను నిర్వహించడంతో ఉద్యోగ అవకాశ పరీక్షల్లో రాణించే అవకాశం ఉంటుందని అందుకు కావాల్సిన సహాయ సహకారాలు అందిస్తానని యువకులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మైనార్టీ మోర్చా అధ్యక్షుడు జాకీర్ హుస్సేన్, అతినారసు తిరుపతయ్య, కావలి వెంకట య్య, దారెడ్డి హన్మంతురెడ్డి, మిద్దె యాదయ్య మలిశెట్టి వెంకట్ రెడ్డి, మట్ట బాలస్వామి, నట్ల బాలస్వామి, సలాం, అనుపటి కృష్ణయ్య, అనుపటి అంజనేయులు, మిద్దె రాముడు, జహంగీర్, జగ్గని రామకృష్ణ, సూర్య సురేష్, మస్కూరి రాజు తదితరులు ఉన్నారు.

రాజ్యాధికారంతోనే మన వర్గాలకు న్యాయం

- గొంగళ్ల రంజిత్ కుమార్

నవతెలంగాణ- ధరూర్
మండలంలోని గొంగళ్ల రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో ఆరోరోజు కొనసాగిన నడిగడ్డ ఆత్మగౌరవ పాదయాత్ర బుధవారం ఉదయం ఉప్పేరు నుంచి గుడ్డెందొడ్డి, వామన్ పల్లి,నర్సన్ దొడ్డిగ్రామం వరకు కొనసాగింది. మధ్యాహ్నం భోజనం విరామం తర్వాత సాయంత్రం చిన్న చింతరేవుల, రేవులపల్లి,పెద్ద చింతరేవుల వరకు చేరింది. అలాగే నడిగడ్డ ఆత్మగౌరవ పాదయాత్రలో భాగంగా గుడ్డెందొడ్డి గ్రామానికి విచ్చేసిన సందర్భంగా గొంగళ్ల రంజిత్ కుమార్ గారికి గ్రామస్తులు పెద్ద ఎత్తున ఎడ్లబండిపై ఊరేగింపుతో స్వాగతం పలికారు. ఈ పాదయాత్రలో మల్దకల్ మండలంలోని సద్దనోనిపల్లి, అమరవాయి అలాగే ధరూర్ మండలం లోని ఓబులోనిపల్లి ప్రజలు పాల్గొని నడిగడ్డ ఆత్మగౌరవ పాదయాత్రకు సంఘీ భావం తెలిపారు. ఈ సందర్భంగా గొంగళ్ల రంజిత్ కుమార్ మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ పేదవర్గాలను చైతన్యం చేయడానికి నడిగడ్డ ఆత్మగౌరవ పాదయాత్ర గ్రామ గ్రామాన ప్రజలను ఐక్యమత్యం చేయడానికి నడిగడ్డహక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతుకగా ముందుండి పోరాటం చేస్తామన్నారు. ఈ ప్రాంతంలో గద్వాల కోటపై బహుజన జండా ఎగరవే యడానికి బహుజనులందరూ ఏకతాటిపైకి రావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, జిల్లా కార్యదర్శి లవన్న, నాగేష్, అవనిశ్రీ, వామన్‌పల్లి, రంగస్వామి, పరుషరాముడు, ధరూర్ మండల అధ్యక్షుడు నెట్టెంపాడు గోవిందు, ఉపాధ్యక్షుడు మునెప్ప, అంజ నేయులు, కేటీదొడ్డి మండల నాయకులు అంజి, బీమన్ గౌడ్, ఏసు, ఉపేంద్ర, ఎల్లేష్, మల్దకల్ మండల అధ్యక్షుడు విష్ణు, ఉపాధ్యక్షుడు ప్రేమ్ రాజ్, కార్యదర్శి తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా ఉగాది వేడుకలు



తిమ్మాజిపేటలో..

నవతెలంగాణ- తెలకపల్లి
మండల కేంద్రంలో మరియు పరిసర గ్రామాల్లో బుధవారం తెలుగు సంవత్సరాది శోభకృత్ నామ సంవత్సర ఉగాది పర్వదిన వేడుకలు ప్రజలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు ఉదయం నుంచే మామిడి తోరణాలతో గృహ అలంకరణ చేసి నూతన వస్త్రాలు ధరించి ఉగాది షడ్రుచుల పచ్చడి సేవించారు ఉగాది ప్రత్యేకమైన భక్ష్యాలు పిండి వంటలు చేసి బంధువులు కుటుంబ సభ్యులు ఆనందోత్సవాలతో జరుపుకున్నారు అనంతరం గ్రామాలలోని గ్రామపంచాయతీ ప్రాంగణలలో వేద పండితులు ఆయా గ్రామాల సర్పంచుల ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం చేసి ఈ సంవత్సరం పంటలు, వర్షాలు ఆదాయ వివరాలను రాశి ఫలాలు, రైతులకు ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామాల సర్పంచులు రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

కందనూలు: జిల్లా కేంద్రంలోని శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి దేవాలయం శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో బుధవారం పండుగ సందర్భంగా నిర్వహించిన ఉగాది వేడుకలు వైభవంగా నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు పాండురంగ శర్మ, కందడై వరదరాజన్ అయ్యంగార్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ శ్రీ శోభక్రుత్ నామ సంవత్సరంలో వివిధ రాశుల వారికి, వివిధ నక్షత్రాల వారికి జన్మ రిత్యా, గోచార రీత్యా ఉన్నటువంటిరాశి ఫలితాలను ఆదాయ ఖర్చులను వివరించారు. రాసులలో దోషాలు ఉన్నవారు ఏ దేవుళ్ళను పూజించాలి విషయాలు కూడా తెలియజేశారు. అనంతరం భక్తులకు రామాలయం అన్నదాన కమిటీ వారిచే ఉగాది పచ్చడిని పంపిణీ చేశారు. అదేవిధంగా తీపి, చేదు, వగరుల కలయికనే ఉగాది పర్వదినమని కష్టసుఖాలను అనుభవిస్తూ తెలుగు కొత్త సంవత్సరానికి నాందిగా ఈ ఉగాదని ప్రముఖ విద్యావేత్త సి.భాస్కర్ రావు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సిఎస్ ఆర్ పాఠశాలలో నెలపొడుపు సాహిత్య సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో ప్రముఖ కవిగాయకుడు కల్వకోల్ మద్దిలేటి అధ్యక్షతన ఉగాది కవిసమ్మేళనం నిర్వహించారు. ఈ సభలో భాస్కర్‌రావు మాట్లాడుతూ.. రైతులు తమ పొలాలలో పండించిన పంటలు ఇంటికొస్తున్న తరుణంలో ఉగాది పండుగ వస్తుందని రైతులు కూలీలు ప్రజలు సంతోషంగా గడిపే రోజని ఆయన వివరించారు. వనపట్ల సుబ్బయ్య కవితా గానంలో మతసామరస్యత సామాజిక విలువలపై కవితా గానం చేశారు. ధర్మకారి రామేశ్వర్ రావు అక్కల రాజేష్, కృష్ణయ్య బాల్ రెడ్డి తదితరులు సామాజికాంశంగా ఉగాది కవితాగానం చేశారు. కవిసమ్మేళనంలో చదివిన కవితలపై పి.వహీద్ ఖాన్ సమీక్షించి సందేశమిచ్చారు. సాంప్రదాయ బద్ధంగా కవులకు.ఉగాది భక్ష్యాలు,పచ్చడి పంచారు. కవులను ఘనంగా శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కందికొండ మోహన్, వనపట్ల సుబ్బయ్య, వహీద్‌ఖాన్, ముచ్చర్ల దినకర్, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు వాస ఈశ్వరయ్య, వాసవీ క్లబ్ అధ్యక్షుడు రమణ, క్లబ్ ఆలయ అర్చకులు కందాడై శ్రీనివాసచార్యులు, కరుణశ్రీ, పద్మావతి, వేణు, వెంకట్ రామన్ చార్యులు, రామాలయ అన్నప్రసాద కమిటీ సభ్యులు అర్థం రవీందర్, విజయ్ కుమార్ గిరి, శ్యామ్, శారద, గొల్ల రాములు, శ్రీనువాసులు పాల్గొన్నారు.

తిమ్మాజిపేట : మండలంలో తెలుగు సంవత్సరాది ఉగాదిని సాంప్రదాయంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల్లో పండుగను ఘనంగా జరుపుకున్నారు. షడ్రుచుల సమ్మేళనం అయిన ఉగాది పచ్చడిని తయారుచేసి కుటుంబ సభ్యులు సన్నిహితులతో కలిసి సేవించారు. ఈ సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం తిమ్మాజిపేట రచ్చబండ దగ్గర గ్రామ సర్పంచ్ వేణుగోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో పంచాంగం గ్రామస్తులకు వినిపించారు అలాగే వివిధ గ్రామాలలో గ్రామపంచాయతీలలోని రచ్చబండలు ఆలయాల్లో పంచాంగ శ్రవణాన్ని వినిపించారు. ఈ సంవత్సరం తెలంగాణ ప్రాంతంలో మంచి వర్షాలు కురుస్తాయని మంచి పంటలు పండుతాయి అని ప్రజలు ఆనందంగా ఉంటారని వివరించారు. మండలంలోని తిమ్మాజీపేట అప్పాజీపల్లి పోతిరెడ్డిపల్లి ఆవంచ తదితర గ్రామాల్లో పంచాంగ శ్రవణానికి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

నవతెలంగాణ- ధరూర్
మండల కేంద్రంలో పరిసర గ్రామాల్లో బుధవారం తెలుగు సంవత్సరాది శోభకృత్ నామ సంవత్సర ఉగాది పర్వదిన వేడుకలు ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే మామిడి తోరణాలతో గృహ అలంకరణ చేసి నూతన వస్త్రాలు ధరించి ఉగాది షడ్రుచుల పచ్చడి సేవించారు. ఉగాది ప్రత్యేకమైన భక్ష్యాలు పిండి వంటలు చేసి బంధువులు కుటుంబ సభ్యులు ఆనందోత్సవాలతో జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. టీసీలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- వంగూరు
తెలుగు సంవత్సరాలలో ఉగాది పండగపురస్కరించుకొని శోభకృత్ నామ సంవత్సర సందర్భంగా భక్తులు ఆలయంలో పూజలు చేసి మొక్కలు చెల్లించుకున్నారు. పురోహితునిచ్చే సాంప్రదాయబద్ధంగా భక్తులు తమ పేర్లపై పేరు బలాలు ఎలా ఉంటాయో అని పురోహితునిచే పంచాంగం చూయించుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అక్కి లావణ్యఎల్లాగౌడ్, జువ్వ కృష్ణయ్య, మేడిశెట్టి సురేష్, నరేందర్‌గౌడ్, యాదగిరిరావు, సైదులు, భక్తులు పాల్గొన్నారు. టీసీలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- తాడూర్
ఘనంగా తెలుగు నూతన సంవత్సర వేడుకలను ఆయా గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు ఆయా గ్రామాల్లో ఉన్న దేవాలయాలలో పంచాంగాలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా రైతులు సంవత్సరంలో ఏ పంటకు బలముందో ఏ పంట బాగా పండుతో తెలుసుకొని ఆ పంటకు ప్రాధాన్యత మిచ్చి సాగు చేసుకుంటారు. అందుకే రైతులకు ఉత్సాహనిచ్చే పండుగగా తీపి వంటలను చేసుకుని ఉగాది పచ్చడితో కుటుంబాలను ఆనందంగా నమ్మకం. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- అచ్చంపేట రూరల్:
పట్టణంలోని శ్రీ సరస్వతి శిశుమందిర్ పాఠశాలకు అనుబం ధంగా నడుస్తున్న వనవాసి సేవ ప్రకల్ప బాలుర వసతిగృహంలో బుధవారం శ్రీ శోభకృతు నామ సంవత్సర ఉగాది వేడుకను ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందని ఉపాధ్యాయుడు క్రాంతి కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బంధం బాల్‌నారాయణ ముఖ్యఅతిథిగా హాజరై ఉగాది ప్రత్యేకతను వివరిం చారు. విశ్వహిందూ పరిషత్ ప్రఖండ అధ్యక్షుడు వెంకటేశ్వరశర్మ, నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కే బాలరాజ్, సత్యనా రాయణ, సుధాకరయ్య, భాస్కర్, పాండురంగం, నందకిషోర్, ఆనంద్, వెంకటేష్, శ్రీధర్, గణేష్, అశోక్, దామోదర్ శెట్టి, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



అచ్చంపేట రూరల్‌లో..



తెలకపల్లిలో..



వంగూరులో..



కందనూలులో..



కందనూలులో..

ముఖ్యమంత్రి కేసీఆర్‌ను బర్తరఫ్ చేయాలి

- బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

నవతెలంగాణ- కందనూలు
తెలంగాణ టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ వ్యవహారంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌ను బర్తరఫ్ చేసి రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించాలని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. గ్రూప్ వన్ పేపర్ లీకేజీ వ్యవహారం వెయ్యి మర్డర్ల తో సమానమైన ఘోరమైన తప్పిదమని ఆరోపించారు. జిల్లా కేంద్రంలోని సాయిగార్డెన్‌లో బుధవారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమా వేశంలో ఆయన మాట్లాడారు.. నోటీసులు ఇవ్వాలను కుంటే రాజకీయ నాయకులకు కాదు మొదట టీఎస్పీఎస్సీ చైర్మన్‌కి, బోర్డ్ సభ్యులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. టీఎస్పీఎస్సీ బోర్డు మెంబర్లు బాధితులు కాదు.. బోర్డ్ మెంబర్స్ అందరూ ప్రధాన నిందితులేనని ఆరోపించారు. ప్రవీణ్ ఒక్కడే కాదు టీఎస్పీఎస్సీలో పనిచేస్తున్న దామెర రమేష్, మద్ది వెంకటేష్, చంద. వెంకటేష్ అందరూ టాప్ 10లో ఉన్నారంటే కుట్ర ఏ మేరలో జరిగిందో తెలుస్తుందన్నారు. ఈ కేసును తక్షణమే సీబీఐ కి అప్పగించి నిజాలు నెగ్గు తేల్చాలని డిమాండ్ చేశారు. ఈ కేసులో తెలంగాణ సీఎం కి మంత్రులకు నోటీసులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. టీఎస్పీఎస్సీలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు అందరికీ పేపర్ లీకేజి సంబంధం ఉందని వాస్తవాలు నెగ్గు తేలే వరకు సమగ్ర దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశారు. మొదటి వెయ్యి మంది ఫోన్ రికార్డ్ పరిశీలిస్తే మంత్రుల పిల్లలు కూడా బయట పడుతారని చెప్పారు. ఇప్పుడు ఉన్న ఆధారాలతో టీఎస్పీఎస్ చైర్మన్ ప్రధాన నిందితుడని, బోర్డ్‌సభ్యులు సహా నిందితులు అవుతారని చెప్పుకొచ్చారు. ఈ కేసును తక్షణమే సీబీఐకి అప్పచెప్పకపోతే ఓఎంఆర్ షీట్ కాలిపోయి ప్రమాదకర కుట్ర జరిగే అవకాశం ఉందన్నారు. ఈ కేసును సీబీఐకి అప్పగిచకుంటే సీఎం కేసీఆర్‌కు ఇందులో పాత్ర ఉందని అనుకోవాల్సి ఉం టుందన్నారు. పెన్‌డ్రైవ్ హాకింగ్ హనీ ట్రాప్ కాదు కావాలని కల్పించిన కట్టు కథ అని చెప్పారు. రెండు సంవత్సరాల క్రితమే పేపర్ లీకేజీ గురించి టీఎస్పీఎస్సీకి తెలుసునని అయినా ప్రభుత్వం ఉదాసీనంగా ఉన్నదంటే ఈ వ్యవహారం వెనుక ఎంత కుట్ర జరిగిందోనని తెలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కొత్తపల్లి కుమార్, బీఎస్పీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



వేప పువ్వు కోసం వెతుకులాట..!

నవ తెలంగాణ- అచ్చంపేట
ఉగాది పండుగ పురస్కరించుకొని ప్రజలు వేప పువ్వు కోసం వెతు కులాట చేస్తున్నారు. ఉగాది పచ్చడి అంటేనే.. చేదు (వేప పువ్వు) , తీపి (బెల్లం), వగరు (మామిడి పిందే) కారం (కారం) , ఉప్పు, పులుపు (చింతపం డు) ఈ ఆరు రుచులతో ఉగాది పచ్చడి తయారు చేయడం ఆనవాయితీ శాస్త్రీ యంగా ఆరోగ్యానికి ఎంతో మంచిది అని చెబుతుంటారు. గత ఏడాది నుంచి వేప చెట్లు రాష్ట్రవ్యాప్తంగా తెగుళ్ల బారినపడి ఎండిపోతున్నాయి. అందులో భాగంగా నల్లమల్ల ప్రాంతం అచ్చంపేట నియోజకవర్గంలో కూడా వేప చెట్లు తెగుళ్లతో ఎండిపోతున్నాయి . బుధవారం ఉగాది పచ్చడిలోకి వేప పువ్వు కోసం ప్రజలు వెతుకులాడే పరిస్థితి కనిపించింది. నలుగురు కలిసిన చోట ఉగాది పచ్చడిలోకి వేప పువ్వు దొరకడం లేదు అంటూ చర్చించుకుంటున్నారు.

ఉగాది కవిసమ్మేళనానికి.. ఆహ్వానం

కందనూలు: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శోభాకృత నామ ఉగాది పండుగను పురస్క రిం చుకొని ఈ నెల 22 ఉగాది రోజున సాయంత్రం 4గంటలకు రవీం ద్రభారతిలో నిర్వహించే ఉగాది కవి సమ్మేళనానికి నాగర్ కర్నూల్ జిల్లాకు చెందిన ప్ర ముఖ కవివనపట్ల సుబ్బయ్యకు ఆహ్వానం అందింది. "తెలంగాణ సహజీవన సా మరస్య విలువలు" అనే అంశంపై ప్రత్యేక కవితాగానం ఉంటుందన్నారు. కవి సమ్మే ళనానికి ఆహ్వానం రావడంపై జిల్లా కవులు, మిత్రులు ఆనందం వ్యక్తం చేశారు.

రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

- తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు అశోక్



నవ తెలంగాణ- పెద్దకొత్తపల్లి
వారం రోజుల క్రితం కురిసిన అకాల వర్షాలకు ఈదురు గాలులకు వనగండ్ల వానకు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు అశోక్ డిమాండ్ చేశారు. బుధవారం మండల పరిధిలోని చంద్రబండ తండాలో తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు అశోక్, కొల్లాపూర్ మండల గిరిజన సంఘం ఉపాధ్యక్షుడు రమేష్‌లు సందర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఈ మధ్యకాలంలో పడిన అకాల వర్షానికి వనగండ్ల వానకుమామిడి చెట్లు, కత్తెర పంట లైన మొక్క జొన్న తదితర పంటలు వేసుకున్న రైతులు భారీగా నష్టపోయారన్నారు. ఒక్కొక్క రైతు ఎకరానికి 30వేల రూపాయల వరకు పెట్టుబడి పెట్టడం జరిగిందని, అకాల వర్షానికి రైతులు భారీగా నష్టపోయారని వీరిని ఆదుకునే బాధ్యత ప్రభుత్వంపై ఉందని వారు అన్నారు. ముఖ్యంగా ఈ ప్రాంతంలోమామిడి తోటలను పెంచారని అకాల వర్షం వనగండ్ల వానకు లక్షల్లో పెట్టుబడి పెట్టి వాటి పెట్టుబడి ఎళ్లక ఆందోళన చెందుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వడగండ్ల వానకు మామిడిచెట్ల పూతలు, పిందెలు రాలిపోవడంతో ఒక చెట్టుకు పూతలు గాని పిందె లు గాని కనబడడం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారని, ఈ సారి నష్టమైనట్టుగా ఏనాడు నష్టం వాటిల్లలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారని వారు అన్నారు. వెంటనే ప్రభుత్వం అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులు స్పందించి, ఆ గ్రామాన్ని సందర్శించి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించి ప్రభుత్వపరంగా ఆపదలో ఉన్న రైతులకు వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గ్రామ గిరిజన రైతులు శంకర్ నాయక్, పీరియా నాయక్, గోప్యనాయక్, దశరథంనాయక్, లచ్చునాయక్, గోపాల్‌నాయక్ ప్రవీణ్‌నాయక్, చందర్‌నాయక్, గోవిందునాయక్, శ్రీనునాయక్ తదితర గిరిజనులు పాల్గొన్నారు.